ప్రజాశక్తి

గురువారం 3 అక్టోబర్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ఇసుక.. మరింత కష్టం..

- అర్ధరాత్రి ఆన్ లైన్ బుకింగ్‌తో పెరిగిన కష్టాలు
- ఫార్సుగా ఉచితం - అందని ద్రాక్షగా ఇసుక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వారం రోజుల్లో ఇసుక కష్టాలు మరింత పెరిగాయి. గతనెల రోజులుగా ఇసుక దొరక్క ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ఆదివారం అర్ధరాత్రి తరువాత ఆన్‌లైన్‌లో ఇసుక బుకింగ్‌కు అవకాశం కల్పించగా అరగంటలోనే నిల్వ కేంద్రాల్లో ఇసుక బుకింగ్ పూర్తయినట్టు చూపారు. అధికారులు ఏయే కేంద్రాల్లో ఎంతెంత ఇసుక నిల్వ ఉన్నదీ చూపినా ఎవరికీ సమీపంలో ఉన్న దాఖలాలు లేవు. గుంటూరు, పల్నాడు జిల్లాల వారికి ఎన్‌టిఆర్ జిల్లాలో బుక్ చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. రాత్రి 12 గంటల నుంచి తెల్లారి మూడు గంటల వరకు వేర్వేరు సమయాల్లో బుకింగ్ తెరవగానే అరగంటలోనే అంతా అయిపోయిందని తెలిసింది. సామాన్యుల కంటే ఇసుక వ్యాపారులే బుక్ చేసుకున్నారని ఆరోపణలు వచ్చాయి. అర్ధరాత్రి బుకింగ్ తెరవడంపైనా విమర్శలు వస్తున్నాయి.

మొత్తంగా ప్రస్తుతం రీచ్‌లకు అనుమతి రాకపోవడం, నదిలో నీరు ఎక్కువగా ఉండటం వల్ల మరో 15 రోజుల వరకు ఇసుక తవ్వే పరిస్థితి లేదని తెలిసింది. దీంతో దీపావళి నాటికి ఇసుక విక్రయాలు గాడిన పడే పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఇసుక లేకపోవడంతో నిర్మాణం రంగంలో మళ్లీ ఒడిదుడుకులు ప్రారంభం అయ్యాయి. వేలాది మంది కార్మికులకు పనుల్లేక అల్లాడుతున్నారు. ఏ రోజు కూలి డబ్బులతో ఆ రోజు పొట్టపోసుకునే భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది. మరోవైపు గృహ నిర్మాణ కాలనీల్లోని లబ్ధిదారులకు కూడా ఇసుక దొరక్క ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయాయి.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జులై 8 నుంచి ఉచిత ఇసుక విధానాన్ని అమలులోకి తెచ్చింది. విశేషం ఏమంటే ఇసుక అందుబాటులో ఉందో లేదో పరిశీలన లేకుండా విధానపరమైన ప్రకటన చేయడం, క్షేత్రస్థాయిలో ఇసుక లభ్యత లేకపోవడం, రవాణా ఛార్జీలు తడిసి మోపెడు కావడం వల్ల వినియోగదారులకు కూడా ఊహించని ధరలకు కొనుగోలు చేయడం భారంగా మారింది. 2019 జూన్ నుంచి డిసెంబరు వరకు వైసిపి ప్రభుత్వ హయాంలో కూడా హడావుడిగా నిర్ణయం తీసుకోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని భవన నిర్మాణ రంగానికి చెందిన పలువురు బిల్డర్లు విమర్శలు

▶ 2లో

ఇసుక సమస్యపై రేపు ధర్నాలు, నిరసనలు : సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న సిహెచ్ బాబూరావు

ఎన్నికల్లో టిడిపి కూటమి వాగ్దానం ప్రకారం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరుతూ శుక్రవారం అన్ని మండలాలు, పట్టణ కేంద్రాల్లో ధర్నాలు, నిరసనలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబూరావు పిలుపునిచ్చారు. బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రవి అధ్యక్షతన బుధవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో బాబూరావు మాట్లాడారు. ఇసుక అందుబాటులో లేక భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారని, ఇసుక విధానంలో గత ప్రభుత్వానికి, ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి తేడా లేదని విమర్శించారు. నేటి నుండి ఇసుక బుకింగ్ ఆన్‌లైన్ విధానం ప్రవేశపెట్టినా ఆచరణలో పేదలకు ఇసుక అందట్లేదన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు తగ్గినా మన దేశంలో పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు తగ్గలేదని అన్నారు. క్రిమినల్ చట్టాలలో మార్పులు తెచ్చి ఉద్యమకారులు, ప్రతిపక్షాలపై నిర్బంధం ప్రయోగించేందుకు పూనుకుంటున్నారని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ వరదల్లో సర్వస్వం

▶ 2లో

కొనసాగిన ఉక్కు సత్యాగ్రహ దీక్షలు

2 లో

చేనేతకు పూర్వవైభవం తెస్తాం : మంత్రి సవిత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న మంత్రి సవిత, ఎమ్మెల్యే, కలెక్టర్

రాష్ట్రంలో చేనేత రంగానికి పూర్వవైభవం తెస్తామని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. గుంటూరులోని సిద్ధార్థగార్డెన్స్‌లో బుధవారం రాత్రి చేనేత మేళా, వస్త్ర ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. స్టాల్స్‌ను, వస్త్రాలను పరిశీలించి కార్మికులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు పూర్వ వైభవం తెచ్చేందుకు సిఎం చంద్రబాబు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు, వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణ ఇస్తామని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ఉన్నతంగా రాణించాలంటే వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవటమే ఏకైక మార్గమన్నారు. కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ సహకారంతో అక్టోబర్ 2 నుండి 14 వరకు ప్రదర్శన అమ్మకాలు జరుగుతాయని, సొంతంగా తయారు చేసే వస్తువులు కాబట్టి నాణ్యత ఉంటుందని, ప్రతి పతి ఒక్కరూ చేనేత వస్త్రం కొనుగోలు చేసి, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో చేనేత, టెక్స్‌టైల్ కమిషనర్ రేఖా రాణి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె.సునీత, కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్యే గళ్లా మాధవి పాల్గొన్నారు.

గుంటూరులో నిరసన తెలుపుతున్న మహిళలు, నాయకులు

నూతన మద్యం పాలసీకి వ్యతిరేకత

- వెనక్కు తీసుకోవాలని ఐద్వా, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన
- మద్య నిషేధం కోసం గాంధీ విగ్రహానికి వినతి

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

నరసరావుపేటలో గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న మహిళలు

నూతన మద్యం పాలసీని వ్యతిరేకిస్తూ ఐద్వా, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఆందోళనలు చేపట్టారు. గుంటూరు శంకర్ విలాస్ సెంటర్లో నిరసన తెలపగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. గుంటూరులో ఐద్వా నగర అధ్యక్షులు జి.రమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. విధానాన్ని మార్చడం ద్వారా షాపుల సంఖ్య పెంచటంతోపాటు, అర్ధరాత్రి 12 గంటల వరకూ విక్రయాలకు అవకాశం ఇస్తున్నారన్నారు. మద్య నియంత్రణ చేయాల్సిన ప్రభుత్వాలు.. గత ప్రభుత్వం ఎక్కువ రేటుకి అందించిందని, మేము ఇప్పుడు తక్కువ రేటుకి అందజేస్తామని చెప్పటం సిగ్గుచేటని మండిపడ్డారు. గుడి, బడి, నివాస ప్రాంతాల్లో షాపులకు అనుమతివ్వడం లాంటి చర్యలు అంగీకార యోగ్యం

▶ 2లో

మహాత్మ గాంధీజీకి ఘన నివాళులు

వార్తలు లోపలి పేజీల్లో

ఇసుక.. మరింత కష్టం..

(మొదటి పేజీ తరువాయి)

గుప్పిస్తున్నారు. ఇసుక సరఫరా లేకపోవడం వల్ల పనులన్ని నిలిచిపోయాయని క్రిడాయ్ అధికారులు సోమవారం కలెక్టర్‌కు వివరించారు. గత నెల రోజుల్లో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఇసుక లభ్యత కష్టతరంగా మారింది. గత నెల 10వ తేదీ నుంచి 23వ తేదీ వరకు తాళ్ళాయపాలెం వద్ద స్టాక్ పాయింట్ ద్వారా రోజుకు 300 నుంచి 400 టన్నుల ఇసుక సరఫరా చేశారు. పల్నాడు జిల్లా మాదిపాడు వద్ద ఏర్పాటు చేసిన స్టాక్ పాయింట్‌లో 24,500 టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నా ఆన్‌లైన్ ద్వారా పేర్లు నమోదు చేసుకున్న వారికే ఇస్తామని గత నెల 1వతేదీ నుంచి 23 వతేదీ వరకు పెండింగ్‌లో పెట్టారు. పల్నాడు జిల్లాలో మొత్తంగా మాదిపాడు స్టాక్ పాయింట్ నుంచి ఇసుక విక్రయానికి అనుమతి ఇచ్చినా ఆన్‌లైన్ వెబ్ సైట్ ప్రారంభం పేరుతో అధికారులు జాప్యం చేశారు. దాదాపు 20 రోజుల పాటు ఇసుక లేక పల్నాడు జిల్లా వాసులు 20 రోజుల పాటు నిర్మాణాలను నిలిపివేశారు. ఉమ్మడి జిల్లాలో 38 రీచ్‌లు ఉండగా ప్రస్తుతం రెండు స్టాక్ పాయింట్‌ల నుంచి మాత్రమే పరిమితంగా సరఫరా చేయడం వల్ల ఉచితం అభాసుపాలైంది. తాళ్ళాయపాలెం, మాదిపాడు నుంచి వాహనాలను జిల్లాలోని వివిధ ప్రాంతాలకు తీసుకు వెళ్లడానికి రవాణా ఛార్జీలు గతంలో కంటే రెట్టింపు అవుతున్నాయి. మాదిపాడు నుంచి మాచర్లకు 140 కిలో మీటర్లు ఉండా రానుపోను 280 కిలో మీటర్లకు ఛార్జీలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో లారీ ఇసుకకు ఛార్జీల రూ.25 నుంచి రూ.30 వేలు చెల్లించాల్సి రావడంతో ఇక ఉచితం అనే మాటకు విలువ లేకుండా పోయింది. ఇసుక అందుబాటులో లేకుండా విధానపరమైన ప్రకటన ఆదారబాదరగా ప్రకటించడమూ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తికి దారితీసింది.

ఇసుక సమస్యపై రేపు ధర్నాలు, నిరసనలు : సిపిఎం

(మొదటి పేజీ తరువాయి)

కోల్పోయిన రైతులకు, కౌలు రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని, వరికి రూ.25 వేలు, ఉద్యాన పంటలకు ఎకరాకు రూ.లక్ష ఇవ్వాలని, పూర్తిగా మునిగిన ఇళ్లకు రూ.25 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాడేపల్లి సుందరయ్య నగర్‌లో మహానాడు ప్రాంతాల్లో ఇళ్లు పూర్తిగా మునిగిపోయిన వారికి ఇంటికి రూ.10 వేలే ఇవ్వడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అమలు జరపాలని కోరారు. అర్హులైన పేదలందరికీ వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు ఇవ్వాలని, ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, రాజధాని అసైన్డ్ రైతులకు కౌలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది. సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి, ఇ.అప్పారావు, ఎన్.భావన్నారాయణ, యస్.యస్.చెంగయ్య, నాయకులు డి.వెంకటరెడ్డి, బి.వెంకటేశ్వరరావు, బి.కోటేశ్వరమ్మ, ఎం.ఎ.చిస్టీ పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ రాష్ట్ర జట్టుకు నందిగామ విద్యార్థి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : పల్నాడు జిల్లా వినుకొండలో ఇటీవల జరిగిన 68వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ -17 ఫుట్‌బాల్ పోటీల్లో సత్తెనపల్లి మండలం నందిగామ జెడ్‌పి పాఠశాల 10వ తరగతి విద్యార్థి పోసిపోగు నవీన్ ప్రతిభ చూపాడు. నవీన్, పోట్లూరి తేజ (గోల్ కీపర్) జిల్లా జట్టులో ఆడి పల్నాడు జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో నవీన్‌ను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో నవీన్ ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. నవీన్‌ను పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎన్.సురేష్ కుమార్, హెచ్ఎం కె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

'దసరా మాముళ్ల కోసం రావొద్దు'

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ : దసరా మాముళ్ల కోసం షాపుల వద్దకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు రావద్దని ది మాచర్ల ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మేడం చినవెంకటేశ్వర్లు, తుమ్మేపల్లి సాంబశివరావు కోరారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఐదేళ్ల నుండి వ్యాపారులు సంతోషంగా లేరని, ప్రస్తుతం ఇసుక లేక కొన్ని వ్యాపారాలు, కార్మిక వర్గానికి పనుల్లేక మిగతా వ్యాపారాల పరిస్థితి బాగలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వ్యాపారులు దసరా మాముళ్లు ఇచ్చే పరిస్థితిలో లేరని తెలిపారు.

నరసరావుపేట, గుంటూరు దీక్షల్లో మాట్లాడుతున్న సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్, గుంటూరు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు

కొనసాగిన ఉక్కు సత్యాగ్రహ దీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి సొంత గనుల కేటాయించి, సెయిల్‌లో విలీనం చేయాలని, ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాల పిలుపు మేరకు గుంటూరు, పల్నాడు జిల్లా కేంద్రాల్లో చేపట్టిన సత్యాగ్రహ దీక్షలు బుధవారమూ కొనసాగాయి. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని గాంధీపార్కు వద్ద ధర్నాచౌక్‌లో సిఐటియు, ఎఐటియుసి, ఇతర సంఘాల ఆధ్వర్యంలో రెండో రోజు దీక్షలను సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్ కుమార్, ఎఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వి రాధాకృష్ణమూర్తి ప్రారంభించారు. తొలుత మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ లాభాల బాటలో, లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచనను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తెస్తామన్నారు. రాష్ట్ర విభజన హామీలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు, టిడిపి, జనసేన ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. విశాఖ ఉక్కు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిద్ర నటిస్తోందని, సిఎం, డిప్యూటీ సిఎంకు రాష్ట్ర ప్రయోజనాలు పట్టడం లేదని విమర్శించారు. రాధాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఎంపీల ఆధారంగా మనుగడ సాగిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై అధికార ప్రతిపక్షాలు ఒత్తిడి తెచ్చి విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నిలబెట్టాల్సింది పోయి నరేంద్ర మోడీ అడుగులకు మడుగులొత్తడం దారుణమన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వీధుల్లో తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు.

గుంటూరు కలెక్టరేట్ ఎదుట సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎ.అరుణ్‌కుమార్ అధ్యక్షతన సత్యాగ్రహ దీక్షలను ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు జంగాల అజయ్‌కుమార్, డాక్టర్ కొల్లా రాజమోహన్ ప్రారంభించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు జంగాల అజయ్‌కుమార్, ఎఐయఫ్టియూ (న్యూ) జిల్లా నాయకులు కె.కోటయ్య మాట్లాడారు. విశాఖఉక్కు పరిశ్రమను కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వాలు ప్రైవేటీకరణ చేయబోమని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షించేందుకు తమను అధికారంలోకి తీసుకురావాలని కోరి, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వేగవంతం చేస్తున్నాయన్నారు. 4200 మంది కాంట్రాక్ట్ కార్మికులకు గేట్ పాసులు ఇవ్వకుండా పని లేదని చెప్పటం, రెండు ఫర్న్ బ్లాస్ట్‌లు పూర్తిగా మూసివేసి ఉత్పత్తిని తగ్గించటం వంటి చర్యల ద్వారా విశాఖ ఉక్కు పరిశ్రమ నష్టాలు బాట పడుతుందని ప్రచారం చేయడంతో పాటు, ప్రైవేటీకరణ చేసేందుకు పూల బాటలు వేస్తున్నారని విమర్శించారు. దేశంలో విశాఖ ఉక్కుకు తప్ప అన్ని ఉక్కు పరిశ్రమలకూ సొంత గనులు ఉన్నాయని, విశాఖకు మాత్రం ఎందుకు సొంతగనులు కేటాయించట్లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థ పట్ల చిన్నచూపు తగదన్నారు. ఒకవైపు బడ్జెట్‌లో రాష్ట్రానికి సరిగా నిధులు ఇవ్వక, మరోవైపు ప్రతిష్టాత్మక విశాఖ ఉక్కును తెగనమ్మటం సరికాదన్నారు. కానీ బీహార్‌కు మాత్రం రూ.59 వేల కోట్ల కేటాయించిందన్నారు. కావున విశాఖ ఉక్కును కాపాడతారని పరిశ్రమ ప్రభావిత ప్రాంతాల్లో టిడిపి భారీ మెజారిటీ వచ్చిందని, ఇప్పటికైనా టిడిపి పునరాలోచించుకొని ఉక్కు రక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇదిలా ఉండగా నరసరావుపేటలో దీక్షలకు యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, విజయసారథి నాయకులు మోహనరావు, సుందరరావు, ఎల్ఐసి ఏజెంట్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఈపూరి మస్తాన్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎ.మారుతి వరప్రసాద్, హుస్సేన్ సంఘీభావం తెలిపారు. దీక్షల్లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, సిలార్ మసూద్, టి.శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వర్లు, వి.విజయలక్ష్మి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాంబాబు, అధ్యక్షుడు కె.వెంకటరావు, బి.శీనివాసరావు కూర్చున్నారు. డి.శివకుమారి, జి.మల్లేశ్వరి, షేక్ మస్తాన్‌వలి, నిర్మల, సాయికుమారి, యు.రంగయ్య, జకరయ్య, చిన్నసైదా పాల్గొన్నారు. గుంటూరు దీక్షల్లో కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ, కార్యదర్శి బి.ముత్యాలరావు, మెడికల్ రిప్రజెంటివ్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ అబ్దుల్ సలీం, సిహెచ్ కుమార్, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె బాష, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిహెచ్.శ్రీనివాసరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎస్‌కె ఖాసింవలి, ఆటో యూనియన్ నాయకులు ఎం.శ్రీనివాసరావు, ఏపీ ఎన్‌జిఒ నాయకులు మూర్తి, ఎఐటియుసి నాయకులు ఆర్.అంజిబాబు, బి.రవికుమార్ పాల్గొన్నారు.

ఇసుక సరఫరాతో పనులు కల్పించాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఇసుక సరఫరా ద్వారా భవన నిర్మాణ కార్మికులకు పనులు కల్పించాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. దీనిపై తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలన్నారు. స్థానిక జండా చెట్టు సెంటర్లో సిపిఎం 28వ వార్డు శాఖ మహాసభకు షేక్ సాయిబా అధ్యక్షతన నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య మాట్లాడుతూ బిజెపిని గద్దె దించే వరకూ సీతారాం ఏచూరి స్ఫూర్తితో పోరాడదామని పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువులు ధరలను తగ్గించాలని, పనుల్లేక ఇబ్బందులు పడుతున్న పట్టణ పేదలకూ ఉపాధి హామీ కింద పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని గుంటూరు మాచర్ల ప్రధాన రహదారి మెయిన్ రోడ్డుకు మరమ్మతులు చేయించాలన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై తీర్మానాలను ఆమోదించారు. శాఖ కార్యదర్శిగా షేక్ సైదులును తిరిగి ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శి డి.విమల, నాయకులు జె.రాజ్‌కుమార్, షేక్ మస్తాన్‌బి, షేక్ ఆయెషా, వి.రామారావు, సైదాబీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నాదెండ్ల

సిపిఎం మండల మహాసభ సిహెచ్ అమరమ్మ అధ్యక్షతన మండల కేంద్రమైన నాదెండ్లలో బుధవారం జరిగింది. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, సీనియర్ నాయకులు ఎన్.కాళిదాసు మాట్లాడారు. సూపర్‌సిక్స్ హామీలను అమలు చేయాలని, రైతులకు పెట్టుబడి సాయం రూ.20 సత్వరమే అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానాలను మహాసభ ఆమోదించింది. రక్షితనీటి పథకం ద్వారా వచ్చే నీరు మురికిగా వస్తున్నాయని, ఫిల్టర్ బెడ్‌లను మార్చాలని, లింకురోడ్లు వేయాలని, కౌల్దార్లందరికీ గుర్తింపు కార్డులు, రుణాలు ఇవ్వాలని తీర్మానాలు చేసింది. అనంతరం నూతన కార్యదర్శిగా దేవభక్తుని శ్రీరామమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతన మద్యం పాలసీకి వ్యతిరేకత

(మొదటి పేజీ తరువాయి)

కాదన్నారు. మద్యం మత్తులో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు చూస్తూ కూడా ఈ విధంగా విచ్చలవిడిగా మద్యం విక్రయాలు చేయటం బాధ్యతా రాహిత్యమన్నారు. జనాభా ప్రాతిపదికన రేషన్ డిపోలను నిర్వహించి ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేస్తే బాగుంటుందన్నారు. నిత్యాసరస్తుల ధరలను తగ్గించి ప్రజలను ఆకలి చావుల నుండి కాపాడాలన్నారు. మద్యం షాపులను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వకుండా ప్రభుత్వమే నిర్వహించాలని, మద్యం నియంత్రణకు, ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి పిహెచ్‌సి సెంటర్‌లో అడిక్షన్ సెంటర్స్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా నగర కార్యదర్శి ఎ.కళ్యాణి, కె.పద్మ, కృష్ణకుమారి, షకీల, సిఐటియు నాయకులు ఖాసిం షహీద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిరణ్, నగర కార్యదర్శి సమీర్, యశ్వంత్, సుచరిత పాల్గొన్నారు.

నరసరావుపేటలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా శ్రామిక మహిళా సమన్వయ కమిటీ పల్నాడు జిల్లా కన్వీనర్ డి.శివకుమారి మాట్లాడుతూ మద్యాన్ని ఆదాయ మార్గాలుగా పాలకవర్గాలు చూస్తున్నాయని విమర్శించారు. మద్యపాన నిషేధం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందని, ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళ అర్ధరాత్రి ఒంటరిగా తిరగగలిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లని గాంధీజీ అన్నారని గుర్తు చేశారు. మహిళలకు కనీసం పట్టపగలూ రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యాన్ని నియంత్రించడం ద్వారా నేరాలనూ అదుపు చేయొచ్చని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, పట్టణ అధ్యక్షులు సిలార్ మసూద్, మహిళా నాయకులు నిర్మల, మాధవి, సాయి పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం : కేంద్ర మంత్రి పెమ్మసాని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించటం వలన ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది వేయవచ్చని కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం శ్రీ వెంకటేశ్వరవిజ్ఞాన మందిరంలో జరిగిన స్వచ్ఛ తా హి సేవా ముగింపు కార్యక్రమంలో పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, శాసనసభ్యులు ఎండీ నసీర్ అహ్మద్, గళ్లా మాధవితో కలసి పాల్గొన్నారు. మహాత్మా గాంధి, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి సంధర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కేంద్ర మంత్రి ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశుధ్య కార్మికులు, ప్రజలతో స్వఛ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ పరిశుభ్రతలో ప్రజలు భాగస్వాములై సహకరించటం వలనే స్వఛ్ఛ గుంటూరు, స్వఛ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యం అవుతుందన్నారు. గుంటూరు నగరాన్ని క్లీన్, గ్రీన్‌గా మార్చేందుకు నిర్వహించే అన్ని కార్యక్రమాలలో పూర్తి స్థాయిలో సహకారం అందించటం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే ఉద్యేశ్యంతో ర్యాలీలు, మానవహారాలు, సమావేశాలు పెద్ద ఎత్తున నిర్వహించటం జరిగిందన్నారు. పారిశుధ్య కార్యక్రమాల్లో క్రియాశీలక పాత్ర పోషించే కార్మికుల సంక్షేమం, ఆరోగ్యానికి సంబంధించి అనేక కార్యక్రమాలను నిర్వహించామన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ స్వఛ్ఛ గుంటూరు సాధనకు అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో కృషి చేస్తామన్నారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు ఎండీ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ కంటికిరెప్పల కాపాడుతున్న కార్మికులకు ప్రతి ఒక్కరు ధన్యవాదాలు చెప్పుకోవాల్సిన అవసరం ఉందని, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. పరిశుభ్రత కేవలం కార్మికుల భాద్యతే కాదని, ఇది ప్రజలందరి సమిష్టి బాధ్యత అన్నారు. నగరంలో ప్రతి నెల ఒక డివిజన్‌లో ప్రత్యేక శానిటేషన్ చేపట్టాలని కమిషనర్ ను కోరారు. శాసనసభ్యులు గళ్లా మాధవి మాట్లాడుతూ స్వఛ్ఛత స్పూర్తితో అధికారులు, ప్రజాప్రతినిధులు స్వఛ్ఛ గుంటూరు సహకారానికి కృషి చేస్తామన్నారు. గుంటూరు మిర్చి, పొగాకు, విద్యాసంస్థలకు ప్రసిద్ధి చెందిన విధంగా స్వఛ్ఛతలో కూడ ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలన్నారు. ప్లాస్టిక్ ఫ్రీ, గ్రీన్ గుంటూరుగా మార్చేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం అన్నారు. ఐటీసీ వైస్ ప్రెసిడెంట్ (హెచ్ ఆర్) వీరా స్వామి మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత పరిశ్రుతకు ఇచ్చిన ప్రాధాన్యతను పరిసరాల పరిశుభ్రతకు పాటించటం వలనే స్వఛ్ఛ గుంటూరు సాద్యం అవుతుందన్నారు. ఐటీసీ సామాజిక సేవ కార్యక్రమంలో గుంటూరులో స్వఛ్ఛత కార్యక్రమాలకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలను అందిస్తామన్నారు. డిప్యూటీ మేయరు సజీలా, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్ శ్రీనివాసు, డి శ్రీనివాస రావు, టి వెంకటకృష్ణయ్య, సిటీ ప్లానర్ రాంబాబు, ఎస్ఈ శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

అరండల్‌పేట స్టేషన్‌లో ఎస్పీ తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక అరండల్ పేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో హాజరుగా ఉన్న అధికారులతో సిబ్బందితో ప్రతి ఒక్కరితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలు గమనించి శుభ్రత పాటించాలన్నారు. సిబ్బందిలో దర్యాప్తు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అరండల్ పేట పోలీస్ స్టేషన్ కు పునర్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాలన్నారు. అదేవిధంగా దర్యాప్తు పెండింగ్లో ఉన్న కేసులు ఏ విధంగా దర్యాప్తు జరుపుతున్న తీరును పెండింగ్ కేసుల సేధింపులకు దోహదపదే దర్యాప్తు విధానాలపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. పోలీస్ స్టేషన్లో హాజరుగా ఉన్న అధికారులతో సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యాకలాపాలు మరియు గంజాయి రహిత సమాజం కోసం కషి చేయాలని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ లో పనిచేయుచున్న సిబ్బంది అందరిని వారి వారి సెక్టార్ల లో కేటాయించాలని సిఐ శ్రీనివాసరావును ఆదేశించారు. డిఎస్‌పి జయరాం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో గాంధీజీకి నివాళులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వఛ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా ముగింపు రోజున ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తో పాటు పలువురు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు గన్న స్వఛ్ఛభారతవనిని సాధించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని ఆయన అన్నారు . స్వాతంత్రం కోసం గాంధీజీ చేసిన త్యాగం మరువలేనిదని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమం లో న్యూరాలజీ విభాగం హెచ్ ఓ డి డాక్టర్ అరుణ కుమారి, సివిల్ సర్జన్ ఆర్ యం ఓ డాక్టర్ సతీష్ కుమార్, అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

పోలీసు కార్యాలయంలో ... : మహాత్మాగాంధీ చిత్రపటానికి జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి చేసిన సేవలను ఆయన కొనియాడారు.

భార్యను హతమార్చిన భర్త

పారిపోతుండగా రోడ్డు ప్రమాదం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వివాహేతర సంబంధం పేరిట అనుమానంతో వేధించి భార్యను హత్య చేసిన ఘటన నరసరావుపేట మండలంలోని పమిడిపాడు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బెల్లంకొండ మండలం వన్నాయపాలెం గ్రామానికి చెందిన దంపతులు మురళి, త్రివేణి(36)లకు 15 ఏళ్ల క్రితం వివాహం అయ్యింది. కుటుంబ కలహాలతో కొనసాగుతున్న వారు ప్రస్తుతం హైదరాబాద్‌లో హాస్టల్‌లో వంట పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈక్రమంలో సెప్టెంబర్ 30వ తేదీన స్వగ్రామం వచ్చారు. త్రివేణి ఆరోగ్యం బాలేదని నరసరావుపేటకు వచ్చారు. పథకం ప్రకారం ఆమె భర్త బెల్లంకొండ నుండి ద్విచక్ర వాహనంపై భార్యతో నరసరావుపేట వస్తూ నరసరావుపేట మండలంలోని పమిడిపాడు గ్రామంలో పొలాల్లో నిర్మానుష్య ప్రాంతానికి తీసుకువెళ్లి హత్య చేశాడు. అనంతరం ఘటనా స్థలం నుండి ద్విచక్ర వాహనంపై పారిపోతూ కారంపూడి సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. స్థానికులు చికిత్స నిమిత్తం నరసరావుపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న రూరల్ సిఐ పి.రామకృష్ణ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. త్రివేణి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతురాలికి ఇరువురు కుమారులు ఉన్నారు. ఆమె తండ్రి లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

మద్యం మత్తులో యువకుడిపై దాడి

ప్రజాశక్తి - తెనాలి

మద్యం మత్తులో ఒక వ్యక్తిపై స్క్రూ డ్రైవర్ తో దాడి చేసిన ఘటన స్థానిక ఎడ్ల లింగయ్య కాలనీలో బుధవారం తెల్లవారు జామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాలనీకి చెందిన నలుగురు యువకులు రోడ్డుపై మద్యం సేవిస్తుండగా అదే ప్రాంతానికి చెందిన గురు రోడ్డుపై మద్యం సేవించటాన్ని ప్రశ్నించాడు. దీంతో ఆగ్రహించిన నలుగురిలో ఒక వ్యక్తి సాయి ఘర్షణకు దిగాడు. తీవ్ర ఆగ్రహానికి గురై గురు పై స్క్రూ డ్రైవర్తో విచక్షణారహితంగా దాడి చేశాడు. క్షతగాత్రుడిని తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

రేషన్ బియ్యం అక్రమ తరలింపును అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి - తెనాలి : రేషన్ బియ్యం అక్రమ తరలింపును రూరల్ పోలీసులు అడ్డుకున్నారు. కొలకలూరు, పెదరావూరు గ్రామంలో మంగళవారం రాత్రి రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు రూరల్ పోలీసులకు సమాచారం రావడంతో అప్రమత్తమయ్యారు. కొలకలూరు లో బొలేరో వాహనంలో తరలిస్తున్న 50 కేజీల సామర్థ్యం కలిగిన 100 బస్తాలు బియ్యంతో సహా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలాగే పెదరావూరు గ్రామం లో కూడా బొలెరో వాహనంలో తరలిస్తున్న ఈ 50 కేజీల సామర్థ్యం కలిగిన 50 బస్తాల బియ్యాన్ని వాహనంతో సహా స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ను అదుపులోకి తీసుకుని రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించారు.

బస్ షెల్టర్‌లో మృతదేహం

ప్రజాశక్తి - చేబ్రోలు : మండంలోని గరువు పాలెం బస్ షెల్టర్‌లో మృతదేహాన్ని గుర్తించినట్లు తహశీల్దార్ కె శ్రీనివాస శర్మ బుధవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గుంటూరు శివనాగరాజు కాలనీకి చెందిన ముప్పాళ్ల ఏసోబు అని తెలిపారు. అతనికి భార్య, వృత్తిరీత్యా ఏసోబు ఊర్లు తిరుగు తూ చెప్పులు కుట్టి జీవనం సాగిస్తుం టాడని, భార్య , కొడుకు కూతురు ఉన్నారని చెప్పారు. గతంలో కూడా ఇంటి నుంచి బయటకు వెళ్ళిన సందర్భంలో కొన్నిసార్లు నేను చనిపోయానని చెబుతూ ఉండేవాడని, కుటుంబ సభ్యులు చెప్పడంతో, డెడ్ బాడీ ఫోటోను వాట్సాప్ పంపి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అతని సంచిలో ఉన్న డాక్టర్ రాసి ఇచ్చిన మెడికల్ స్లిప్పులు టాబ్లెట్లు, బట్టి మృతునికి ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నట్లు ఎస్ ఐ డి వెంకట కృష్ణ చెప్పారు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ గారి కోర్టులో
E.A 83/2024 in E.P No.19/2021 in O.S No. 135/1995

Between:
Sri Eadara Nageswara Rao
......Petitioner/Dhr/Plaintiff
Vs
J. Sri Majeti Venkateswara Rao(died),
5.Smt Majeti Subba Ratnam,
3.Smt Majeti Neeraja alias Koppuravuari Neeraja,
4. Smt Kanamarlapudi Pallavi,
.... Respondents/JDrs

To:
R2. Smat Majeti Subba Ratnam, W/o Late Venkateswara Rao, R/o Door No.19-1-44, Flat No. 407, Sindhu Block, Tirumala Palace, Kota Bazaar, Narasaraopet Town & Mandal, Palnadu district.
R4. Smt Kanamarlapudi Pallavi, W/o Anil Kumar, Door No. 13-1-44, Kothapeta, Guntur City & District.

. పై నెంబరు వారసుల పిటిషన్ నందు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ప్రతివాదులు/రెస్పాడెంటులు అయిన మీకు ఎన్ని మారులు నోటీసులు/సమన్లు పంపిననూ మీకు ముట్టక/ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు పై ఇ.పి వారసుల పిటిషన్ నందు మీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. వాయిదా 15-10-2024వ తేదీ అయియున్నది. కావున మీరు పై ఇ.పి వాయిదా రోజు అనగా ది.15-10-2024న ఉదయం గం॥ 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, మీ తరుపు లాయరు గారి ద్వారా గానీ హాజరై పై దావాలో మరియు సదరు ఇ.పిలోని E.A 83/2024 నందు మీయొక్క వాదనకు నుగుణముగా సమాధానము మరి ఏదేని కౌంటర్ క్లెయిమ్ వంటి ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షములో తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

వాయిదా తేది: 15-10-2024.

కొడాలి నాగేశ్వరరావు,
వాది తరపు న్యాయవాది,
చిలకలూరిపేట,
సెల్ నెం : 98481 69280

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ గారి కోర్టులో
E.A 84/2024 in E.P No.19/2021 in O.S No. 135/1995

Between:
Sri Eadara Nageswara Rao,
....Petitioner/Dhr/Plaintiff
Vs
1. Sri Majeti Venkateswara Rao (died),
2. Smt Majeti Subba Ratnam,
3. Smt Majeti Neeraja alias Koppuravuari Neeraja,
4. Smt Kanamarlapudi Pallavi,
.... Respondents/JDrs

To:
R2. Smat Majeti Subba Ratnam, W/o Late Venkateswara Rao, R/o Door No.19-1-44, Flat No. 407, Sindhu Block, Tirumala Palace, Kota Bazaar, Narasaraopet Town & Mandal, Palnadu district.
R4. Smt Kanamarlapudi Pallavi, W/o Anil Kumar, Door No.13-1-44, Kothapeta, Guntur City & District

పై నెంబరు వారసుల పిటిషన్ నందు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ప్రతివాదులు/రెస్పాడెంటులు అయిన మీకు ఎన్ని మారులు నోటీసులు/సమన్లు పంపిననూ మీకు ముట్టక/మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు పై ఇ.పి వారసుల పిటిషన్ నందు మీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపరు ప్రకటన తెలియజేయటమైనది. వాయిదా 15-10-2024వ తేదీ అయియున్నది. కావున మీరు పై ఇ.పి వాయిదా రోజు అన ది.15-10-2024న ఉదయం గం॥ 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, మీ తరుపు లాయరు గారి ద్వారా గానీ హాజరై పై దావాలో మరియు సదరు పై ఇ.పిలోని E.A 84/2024 నందు మీయొక్క వాదనకు నుగుణముగా సమాధానము మరి ఏదేని కౌంటర్ క్లెయిమ్ వంటి ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షములో తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయట మైనది.

వాయిదా తేది: 15-10-2024. ఇట్లు

కొడాలి నాగేశ్వరరావు,
వాది తరపు న్యాయవాది,
చిలకలూరిపేట,
సెల్ నెం : 98481 69280

మహారాజశ్రీ అడిషనల్ సివిల్‌జడ్జి సీనియర్ డివిజన్, నరసరావుపేట గారి కోర్టులో
EA 58/2023 IN EP 29/2022 IN OS 342/2018

Between :
Shaik Peeru Saheb ... Petitioner / DHR
Vs
Kalluri Seethaiah (Died) and others
.... Respondents

To,
Respondent No.5 /Proposed Party No.4 :
Kalluri Veeranjaneyulu, S/o Seethaiah, R/o D.No. 15-93, Chinnapeer Saheb Street, Chilakaluripet Town and Mandal, Palnadu District.

పై నెంబరు గల పిటీషన్‌లో మీకు పలుమార్లు నోటీసులు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తమై ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున ది. 17-10-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపనలు తెలుపుకొన గలరు. లేనిచో మీ యందు పరోక్షంగా తీర్మానించ బడునని తెలియ పరచటమైనది.

(కోర్టువారి అనుమతితో)

వాయిదాతేది : 17-10-2024

ఇట్లు
M.Harish Kumar
Advocate,
Narasaraopet
Cell No. 9000727483.

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE COURT, NARASARAOPET
CMA : 8/2024

Between :
Davuluri Anjaiah ... Appellant
And
Mareddy Venkata Radha Ramani
.... Respondent

పై నెంబరు దావాలో వాది ప్రతివాది మీద సివిల్ మిసిలినీయస్ అపీల్ వేసియున్నారు. ప్రతివాది అనేక పర్యాయములు కోర్టుద్వారా నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ జేయటమైనది. ది. 29-10-2024కి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజున అనగా ది. 29-10-2024 తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో శ్రీ కోర్టువారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించెదరని ఈ ప్రకటన ద్వారా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 29-10-2024

కె.బుచ్చిదంతాచారి
అడ్వకేట్ ఫర్ అప్పిలెంట్,
నరసరావుపేట.
సెల్ నెం. 94416 55377

రాష్ట్ర జుట్టుకు ఎంపికైన క్రీడాకారులు

విజేతలుగా కర్నూలు, అనంతపురం జట్లు

ముగిసిన సెపక్‌తక్రా రాష్ట్ర స్థాయి పోటీలు

బాలికలు, బాలుర విభాగంలో రాష్ట్ర జట్లు ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పెదమక్కెన జెడ్‌పి పాఠశాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన రాష్ట్రస్థాయి 68వ సెపక్ తక్రా పోటీలు బుధవారం ముగిశాయి. విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు అనంతపురం, కర్నూలు కడప జిల్లాల నుండి క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. హోరాహోరీగా సాగిన పోటీల్లో బాలుర విభాగంలో ప్రకాశం జిల్లా జట్టుపై కర్నూలు జట్టు, బాలికల విభాగంలో అనంతపురం జిల్లా జట్టుపై కృష్ణా జిల్లా జట్టు విజయం సాధించాయి. మూడో స్థానంలో పశ్చిమగోదావరి జిల్లా జట్టు నిలిచింది. బాలికల విభాగంలో అనంతపురం జిల్లా జట్టు విజయం సాధించగా రెండు, మూడు స్థానాలను కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లా జట్లు దక్కించుకున్నాయి. విజేతలకు సత్తెనపల్లి మున్సిపల్ మాజీ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి, జనసేన నాయకులు బొర్రా వెంకట అప్పారావు, ఇంటర్మీడియట్ విద్యా ఆర్‌ఐఒ జి.కె.జుబేర్, గుంటూరు జిల్లా వృత్తి విద్యాధికారి జె.పద్మ, బహుమతులు ప్రదానం చేశారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్రజట్లకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.అన్న పూర్ణమ్మ సాంబశివరావు, సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జి.శ్రీనివాసులు, టోర్నమెంట్ పరిశీలకులు సి.మారుతీ ప్రసాద్, అండర్ -19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి.నరసింహారావు, సహాయ కార్యదర్శి సి.హెచ్.పద్మాకర్, ఇంటర్ క్రీడల కార్యదర్శి యస్.సుధాకర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.శివరామకష్ణ, పిఇటిలు పాల్గొన్నారు.

రాష్ట్ర బాలుర జట్టు

ఎమ్.ఉమేష్ (కర్నూలు), ఎస్.శివకృష్ణ (ప్రకాశం), వై.రాహూల్ (పశ్చిమగోదావరి), యు.వెంకటేష్ (నెల్లూరు), వై.విశ్వాస్ పాల్ (తూర్పుగోదావరి), స్టాండ్ బైలు... ఎం.మణికంఠ (కర్నూలు), ఎస్.రోహిత్ (అనంతపురం), కె.శ్రీనాధ్ (గుంటూరు).

రాష్ట్ర బాలికల జట్టు

సి.మానస (అనంతపురం), కె.రమ్య (అనంతపురం), బి.ఉమాదేవి (కృష్ణా), షేక్ మనీషా బేగం (పశ్చిమగోదావరి), ఎస్.హసీనా (కర్నూలు), స్టాండ్ బైలు... ఆర్.అమృత (కృష్ణా), జి.చైతన్య కుమారి (అనంతపురం), టి.యామిని (గుంటూరు).

బుద్ధుని బొమ్మలు దొరికిన ప్రదేశంలో పరిశీలన

ప్రజాశక్తి - అమరావతి

ధరణికోటలోని పొలాల్లో బుద్ధుని పాలరాతి బొమ్మలు లభ్యమైన నేపథ్యంలో వాటిని పురావస్తు శాఖ సూపరింటెండెంట్ గోపీనాథ్ జీన, డిప్యూటీ సూపరింటెండెంట్ బోయ బుధవారం పరిశీలించారు. బొమ్మలు లభించిన ప్రదేశంలో కొన్ని ప్రాముఖ్యమైన పెంకులు, కట్టడాలకు సంబంధించినవి దొరికాయన్నారు. పరిశీలనలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ సూర్య, ఇన్‌ఛార్జి చినబాబు ఉన్నారు.

మహాత్మునికి ఘన నివాళి

నరసరావుపేటలో ఎమ్మెల్యే అరవిందబాబు నివాళులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. గాంధీ ప్రబోధించిన అంహిసా మార్గాన్ని అందరూ పాటించాలని వక్తలు ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలనూ నిర్వహించారు. ఇందులో భాగంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని మున్సిపల్ కార్యాలయం కూడలి వద్ద విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్డీఓ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆర్డీఓ మధులత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కలెక్టరేట్ ప్రాంగణాన్ని కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ సూరజ్, డిఆర్వో వినాయకం, ఇతర జిల్లా అధికారులు శుభ్రం చేశారు. ప్లాస్టిక్ కవర్లు, చిత్తు కాగితాలు, గాజు పెంకులను తొలగించారు. వచ్చేవారంలో కూడా చెత్తను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గాంధీజీ విగ్రహానికి ఎమ్మెల్యే అరవిందబాబు, టిడిపి డాక్టర్స్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు పూలమాలలేశారు. గుంటూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాల వేసి నివాళులర్పించారు. నాయకులు కె.కిరణ్, జి.జనార్ధన్‌బాబు, వి.శివ, వి.రవి, జి.పూర్ణచంద్రరావు, కె.లక్ష్మి, మాబు, ఖలీల్, వెంకటేశ్వర్లు, క్రాంతి, మధు పాల్గొన్నారు. శ్రీనాథ సాహితీ పరిషత్ ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్‌లోని తిలక్ పబ్లిక్ స్కూల్‌లో గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పరిషత్ కార్యదర్శి స్వర్ణ చినరామిరెడ్డి, హెచ్‌ఎం నరసింహారావు మాట్లాడారు.

ప్రజాశక్తి - క్రోసూరు

స్థానిక పిహెచ్‌సిలో మహాత్మ గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు వైద్య సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడారు. సాంబశివరావు, శివుడు, అమర జ్యోతి, రాణీ, ప్రభాకర్‌రావు, ఫాతిమా, ఫ్రాంక్లిన్ ఫిలిప్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

ఎంపిడిఒ కార్యాలయం వద్ద విగ్రహానికి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పూలమాలలేసి నివాళులర్పించారు. తనకు ఆదర్శం గాంధీజీ అని, ఆయన వల్లే ఈ స్థాయికి ఎదిగానని అమెరికా మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా చెప్పారని గుర్తు చేశారు. గాంధీని ప్రపంచం ఎప్పటికీ మరిచిపోదన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్‌ఎస్‌పి మైదానంలోని సాయిబాబా గుడి వద్ద నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి స్వయంగా చీపురు పట్టి ఊడ్చారు. ఆలయ పరిసరాల్లో చెత్త, ముళ్లకంపను తొలగించారు. మునిసిపల్ ఛైర్మన్ దస్తగిరి, కమిషనర్ సుభాష్ చంద్రబోస్, నాయకులు పి.అయిబ్‌ఖాన్, ఎం.రమేష్, పివి సురేష్‌బాబు, పి.పూర్ణచందర్రావు, ఎన్.రామకోటేశ్వరరావు, పి.సైదారావు, ఆర్.వీరాంజనేయరెడ్డి, జి.శ్రీనివాసరావు, ఎం.నరసింహారావు, పి.కృష్ణ, ఎస్.శ్రీనివాసరావు, చికెన్ బాబు, బి.గోవిందరాజులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని గాంధీ విగ్రహానికి ఎమెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీజీ చేసిన పోరాటాలను వివరించారు. నాయకులు కె.దుర్గారావు, బి.శ్రీనివాసరావు, కేశవరెడ్డి, యలమంద, శ్రీనివాసయాదవ్, వజ్రంనాయక్, అనీల్ కుమార్, అన్వర్‌బాషా, సురేష్ పాల్గొన్నారు. ఆవోపా, ఆవోపా ఎడ్యుకేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో సభ్యులు పాత మాచర్లలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జెవికెఎస్ ప్రసాద్, ఆర్.ప్రసాదరావు, ఎన్.శ్రీనివాసరావు, ఎస్‌విఎస్ నాగరాజు పాల్గొన్నారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ మాచర్ల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని రామాలయం సెంటర్లోని గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. జెవికెఎస్ ప్రసాద్, పి.పిచ్చయ్య, పి.ధనలక్ష్మీ, ఎం.వెంకటలక్ష్మీ, కె.భవాని, ఎన్.లక్ష్మీ ప్రమీల, ఎ.రమాదేవి, సిహెచ్.అనురాధ, నీరజ పాల్గొన్నారు. స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి తహశీల్దార్ జియా ఉల్ హక్ పూలమాలలతో నివాళు లర్పించారు. ఆర్ఐ శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ, పెదకూరపాడులో ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, భాష్యం ప్రవీణ్ నివాళులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

గాంధీ, లాల్ బహుద్దూర్ శాస్త్రీ జయంతి సందర్భంగా వారి విగ్రహాలకు పూలమాలలేసి ప్రజా చైతన్య భారతీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఎ.ప్రభుదాస్, జానికిరామాయ్య, పి.యిర్మియా, పి.వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, పి.ప్రేమ్‌కుమార్, మాబు, ప్రసాద్, శ్రీరామ్‌మూర్తి, హరిబాబు, నాసరయ్య, చిన్న పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. రఘురాం నగర్‌లోని ప్రజా వేదిక వద్ద చిత్రపటానికి కూటమి నాయకులు నివాళు లర్పించారు. గాంధీ బొమ్మల సెంటర్లో జాతీయ నాయకుల విగ్రహాలకు పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు, యువజన సంఘం, సంఘ పెద్దలు పూలమాలలు వేశారు. సబ్ జైలు వద విగ్రహానికి వాసవి మణికంఠ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలేశారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గాంధీ చిత్రపటానికి ఎస్‌ఐ వి.బాలకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో కలసి స్వచ్ఛభారత్‌లో భాగంగా స్టేషన్ పరిసరాలను శుభ్రం చేశారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి - అమరావతి

స్థానిక గాంధీ విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. బి.హనుమంతరావు, అస్మిత్ పాల్గొన్నారు.

కూటమి మాటిచ్చినా తీరని కష్టాలు

- ఇసుక సరఫరా కోసం భవన నిర్మాణ కార్మికుల ర్యాలీ
- తహాశీల్దార్ కార్యాలయం వద్ద రేపటి ధర్నా జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కూటమి ప్రభుత్వం వచ్చి మూడు నెలలు దాటిన ఇసుక సరఫరా అవ్వక, ఇళ్ల నిర్మాణాలు జరగక, భవన నిర్మాణ పనుల్లేక కార్మికుల కష్టాలు పడుతున్నారని భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎ.ప్రసాద్‌రావు అన్నారు. స్థానిక గార్లపాడు బస్టాండ్ సెంటర్ అడ్డా వద్ద కార్మికులు బుధవారం నిరసన ర్యాలీ చేపట్టగా ప్రసాద్‌రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం జరిగిందని, తమ ప్రభుత్వం వస్తే కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని చెప్పిన కూటమి అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటినా కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. గత మూడు నెలల నుండి పల్నాడు జిల్లాలో ఇసుక సరఫరా కాక కార్మికులకు

పనులు లేక కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితులు దాపురించాయన్నారు. ఉచిత ఇసుక అని ప్రభుత్వం ప్రకటించడమే కానీ ఆచరణలో అమలు కావడం లేదన్నారు. పల్నాడు జిల్లా చుట్టూ ఇసుక రీచ్‌లు ఉన్నప్పటికీ ఆన్‌లైన్‌లో పల్నాడు జిల్లాను చూపించడం లేదని చెప్పారు. ఈ విషయమై ఇప్పటికే ఎమ్మెల్యేలు అందరికీ వినతి పత్రాలిచ్చిన స్పందన లేదని విమర్శించారు. గత ప్రభుత్వం హయాంలో ఇసుక లేక కొంతకాలం, కరోనా లాక్డౌన్ కాలంలో మరికొంత కాలం పనుల్లేక ఇబ్బందులు పడుతున్న భవన నిర్మాణం కార్మికులకు రూ.10 వేల ఆర్థిక సహాయం ఇవ్వాలని కోరినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం అయినా నిర్మాణ కార్మికులకు ఆర్థిక సహాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ కార్యాలయాల వద్ద శుక్రవారం జరిగే ధర్నాలో భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం పట్టణ అధ్యక్షులు జి.సాల్మన్‌రాజు, నాయకులు, విహెచ్ రామారావు, కె.ఆంజనేయులు, పి.శ్రీను, ఆర్.కొండలు, జార్జి, రాంబాబు, అంకమ్మరావు పాల్గొన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న పంటలకు

ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలి

రైతు సంఘం నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

అధిక వర్షాలకు పంట దెబ్బతిన్న రైతులను ఆదుకునేందుకు ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎంటిఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామంలో రైతుల పంట పొలాలను పరిశీలించి, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ ఆగస్టు చివరిలో కురిసిన అధిక వర్షాలకు చిర్రావూరు గ్రామంలోని లంక పొలాలలో సాగు చేసే రైతులు కృష్ణానది వరద ధాటికి పంటలు దెబ్బతిని, పూర్తిగా నష్టపోయారని అన్నారు. లంక పొలాలలో విద్యుత్ మోటార్లు రోజులు తరబడి నీళ్లల్లో ఉండడం వలన ఆ మోటార్లు రిపేర్లు చేసుకునేందుకు సుమారు 2000 రూపాయల నుండి 15వేల రూపాయలు రూపాయల వరకు ఖర్చు అవుతుందని, పంట నష్టపోయిన రైతుకు మోటార్ల రిపేరు అధిక భారం అయిందని ఆయన అన్నారు. అదేవిధంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం పదివేల రూపాయలు ప్రకటించినప్పటికీ, ఆ పరిహారం కొంతమందికే మాత్రమే అందిందని, రైతులు వాపోతున్నారని అన్నారు. మరలా రైతులు కొత్తగా పంటలు వేసేందుకు ప్రభుత్వం అందించే పదివేల రూపాయలు దుక్కి దున్ని, పంట వేసేందుకు సరిపోయే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికే కౌలు చేసే రైతులు 30 వేల నుండి 50 వేల రూపాయల పెట్టుబడులు పెట్టారని అన్నారు. తక్షణమే వ్యవసాయ అధికారులు పంట నష్టపోయిన రైతుల పొలాలను పూర్తిగా పరిశీలించి, పంట నష్టం అంచనా వేసి, నష్టపరిహారం ఎకరాకు రూ. 25 వేలు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, బొప్పన గోపాలరావు, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు : పెదనందిపాడు, కాకుమాను మండలాల్లో ఎరువుల కొరతను నివారించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు డిమాండ్ చేశారు. పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో

చిర్రావూరు లంక పొలాల్లో దెబ్బతిన్న వ్యవసాయ మోటార్లను పరిశీలిస్తున్న నాయకులు

జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాలలో అవసరమైన మోతాదులో ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు. శనగ, మొక్కజొన్న, పొగాకు దుక్కులకు ఎరువులు వేసే అదనులో ఎరువుల లభ్యత లేక రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రత్యేకించి డిఏపి కొరత తీవ్రంగా ఉందని, దీనిని అదునుగా చేసుకొని ప్రైవేటు వ్యాపారస్తులు ఎమ్మార్పీ ధర కన్నా ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని తెలిపారు. తద్వారా రైతులపై అదనపు భారం పడుతుందని తెలిపారు. సంబంధిత వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించి, రైతు సేవా కేంద్రాలలో ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అ సమావేశంలో కౌలు రైతు సంఘం నాయకులు చుక్కా యానాదులు, రైతు సంఘం నాయకులు నల్లమోతు రాజేంద్ర, దొప్పలపూడి రమేష్ బాబు పాల్గొన్నారు.

మొక్కల ద్వారానే ప్రాణవాయువు

బాలకుటీర్ విద్యా సంస్థ వ్యవస్థాపకులు మంగాదేవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

భావితరాల వారికి స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్ విద్యా సంస్థల వ్యవస్థాపకురాలు ఎన్.మంగాదేవి పిలుపునిచ్చారు. కొంత మంది ప్రకృతిని నాశనం చేస్తున్నారని అది మనల్ని క్షమించదని, దానిని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి నేతత్వంలోని ఎవర్ గ్రీన్ ఎర్త్ ఫౌండేషన్, సాయి భాస్కర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, ఉన్నతి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం శ్యామల నగర్ ఎక్స్టెన్షన్లో 400 పైగా మొక్కలు నాటారు. నగరంలోని పలువురు వైద్యులు, ఆక్స్ఫర్డ్ మహిళ జూనియర్ కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు పలువురు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. మంగాదేవి మాట్లాడుతూ డాక్టర్ నరేంద్ర రెడ్డి ఐదు సంవత్సరాలగా శ్యామల నగర్, పరిసర ప్రాంతాలలో వేలాది మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. డాక్టర్ నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ వాయు కాలుష్యాన్ని అధిగమించాలి అంటే చెట్లను పెంచడమే ఏకైక మార్గమని అన్నారు. తాము నాటిన మొక్కలు నేడు చెట్లుగా ఎదిగి నీడ నీడనిస్తుండడం ఎంతో మానసిక సంతృప్తిని, ఆనందాన్ని ఇస్తున్నదని, ఇప్పటికీ సుమారు నాలుగు కిలోమీటర్ల మేర మొక్కలు నాటడం పూర్తయిందని తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ తారకనాథ్, డాక్టర్ అమర్నాథ్ ,డాక్టర్ వి వి రామకుమార్, ఐఎంఏ నగర కార్యదర్శి డాక్టర్ బాలినేని సాయికృష్ణ తదితరులు మాట్లాడుతూ ఇటువంటి మహత్తర కార్యక్రమంలో భాగస్వాములవ్వడం ఎంతో ఆనందాన్ని ఇస్తున్నదని తెలిపారు. అనంతరం విద్యార్థుల చేత డాక్టర్ నరేంద్ర రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉడుముల శ్రీనివాసరెడ్డి, బి.ఎం.ఆర్ గ్రూప్ చైర్మన్ బూసిరెడ్డి మల్లేశ్వర రెడ్డి, డాక్టర్ దీప్తి రెడ్డి, ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల డైరెక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, కళాశాల డీన్ కందిమళ్ల సాంబశివరావు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో గాంధీ జయంతి

ప్రజాశక్తి - తెనాలి

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి సబ్ కలెక్టర్ సంజనా సింహతో పాటు పలువురు సిబ్బంది నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అహింసే ఆయుధంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి గాంధీ అని చెప్పారు. కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది, పలువురు విఆర్వోలు పాల్గొన్నారు.

మండల కేంద్రాల వద్ద రేపటి ఆందోళనను జయప్రదం చేయండి

మాట్లాడుతున్న ఈమని అప్పారావు

ప్రజాశక్తి - మంగళగిరి

ఉచిత ఇసుక హామీ అమలు చేయాలను కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో 4వ తేదీన జరిగే ఆందోళనలను జయప్రదం చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు పిలుపునిచ్చారు. దుగ్గిరాల మండలం మంచికలపూడి గ్రామంలో గ్రామ సిపిఎం శాఖ మహాసభ వై స్టాలిన్ అధ్యక్షతన బుధవారం జరిగింది. మహాసభలో గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించాలని తీర్మానించారు. మంచికలపూడి గ్రామానికి ప్రత్యేకంగా సచివాలయాన్ని ఏర్పాటు చేయాలని, సిసిఎల్ కంపెనీ నుండి పెనుమూరు వరకు బిటి రోడ్డు నిర్మాణం చేయాలని, కల్లు గీత కార్మికులకు పాలసీని ప్రభుత్వం ప్రకటించాలని, మద్యపానాన్ని నిషేధించాలని, గ్రామంలో డొంక రోడ్లను నిర్మాణం చేయాలని మహాసభ తీర్మానించింది. అనంతరం శాఖా కార్యదర్శిగా మహాసభ ఏకగ్రీవంగా వై బ్రహ్మేశ్వరావును ఎన్నుకున్నారు. కార్యక్ర˝మంలో నాయకులు జె బాలరాజు, ఎం నాగమల్లేశ్వరరావు, ఎం నరసింహారావు, ఎ పాములు, డి జకరయ్య, వి శేషగిరిరావు, వై గంగాభావాని పాల్గొన్నారు. ముందుగా సిపిఎం నేత సీతారాం ఏచూరి, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఉచిత ఇసుక హామీని వెంటనే అమల్లోకి తేవాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎన్నికల సందర్భంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక విధానాన్ని వెంటనే అమల్లోకి తెస్తామని సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ నెల నాల్గో తేదీన శుక్రవారం మండల కేంద్రాల వద్ద జరిగే ధర్నాలో భవన నిర్మాణ కార్మికులు, అసంఘటిత కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటినా ఉచిత ఇసుక హామీని నేటికీ అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం గద్దె దిగడానికి ఇసుక విధానం ఒక కారణమన్నారు. ఇప్పటివరకు డంపింగ్ యార్డుల్లో అనాటికి నిల్వ ఉన్న ఇసుకను సరఫరా చేసేందుకు లోడింగ్ ఛార్జీల పేరుతో చేసిన వసూళ్ల పర్వం గత ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వానికి పెద్ద తేడా లేదన్నారు. ఉచిత ఇసుక హామీని వెంటనే అమలు చేయాలని, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నిరంతరం ఇసుక సరఫరాను అందుబాటులోకి తీసుకు రావాలనిడిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పని చేయించి బోర్డు ద్వారా కార్మికులకు రావాల్సిన పాత బకాయిలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం శుక్రవారం జరిగే ఆందోళనల్లో భవన నిర్మాణ కార్మికులు, భవన నిర్మాణ యజమానులు పాల్గొని జయప్రదం చేయా లని కోరారు.

తెనాలి సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అక్టోబర్ 4న తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం తెనాలి కమిటి నాయకులు కొల్లిపర బాబుప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 10:00 గంటలకు ప్రారంభమయ్యే ధర్నాలో ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు పాల్గొనాలన్నారు. కార్మిక రంగానికి అవసరమైన ఇసుకను అందుబాటులోకి తేవాలని, కార్మికులందరికీ పని కల్పించి సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, పెండింగులో ఉన్న అన్ని క్లెయింలను చెల్లించాలని, కార్మికులకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ జరిగే ధర్నాలో కార్మికులు అత్యధిక సంఖ్యలో హాజరవ్వాలని పిలుపునిచ్చారు.

గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న చేనేత కార్మికులు

చేనేత కార్మికులందరికీ నేతన్న నేస్తం ఇవ్వాలి

ప్రజాశక్తి మంగళగిరి : నేతన్న నేస్తం పథకం ప్రతి చేనేత కార్మి కుడికి వర్తింప జేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ అన్నారు. చేనేత పరిశ్రమకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరుతూ గాంధీ జయంతి సందర్భంగా మంగళగిరి పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ సెంటర్లో గల గాంధీ విగ్రహం వద్ద చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బాలకృష్ణ మాట్లాడుతూ గాంధీ చెప్పిన ఆశయాలను పాలకవర్గాలు ఆచరణలో అమలు చేయడం లేదని విమర్శించారు. 11 రకాల రిజర్వేషన్లను చేనేతపై అమలు చేయాలని, చేనేత కార్మికులకు 200 యూనిట్లకు కరెంటు ఉచితంగా ఇస్తామని చెప్పిన జీవో వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, చేనేత కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సహకార సంఘాలకు ఇవ్వవలసిన బకాయిలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మగ్గాల షెడ్డుల్లోకి నీళ్లు వచ్చిన చేనేత కార్మికులకు రూ.25 వేలు ఇంకా కొంతమందికి అందలేదని, వారికి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి డి రామారావు, ఎస్ నరసింహారావు, సిహెచ్ సీతా రామాంజనేయులు, జె శివ భవన్నారాయణ, బి రాంబాబు, ఆనంద్, బాబ్జి పాల్గొన్నారు. తొలుత గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

దళితులకు శ్మశాన స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి-తాడేపల్లి : దళితులకు శ్మశాన స్థలం కేటాయించాలని, అంబేద్కర్ నగర్లో కమ్యూనిటీ హాలు నిర్మాణం, రోడ్లు నిర్మాణం చేయాలని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, కృష్ణ వాటర్‌ను సరపరా చేయాలని, ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకొని నివసిస్తున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని కోరుతూ మహాసభలో తీర్మానం చేశారు. ఉండవల్లి అంబేద్కర్ నగర్ సిపిఎం శాఖ మహాసభ కంచర్ల శేషయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. మహా సభలో రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి మాట్లాడుతు విద్యుత్ అదనపు భారాన్ని వినియోగదారులపై మోపడాన్ని ప్రభుత్వం ఉపసంహరి ంచుకోవాలని, ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని కోరారు. అనంతరం అంబేద్కర్ నగర్ సిపిఎం శాఖ కార్యదర్శిగా సంకురు ఇమ్మానియేల్ రాజు ఎన్నికయ్యారు. మహాసభలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, డివిజన్ నాయకులు సిహెచ్.సుందరరావు, బి.కోటేశ్వరరావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి ప్రాంత పారిశుధ్య కార్మికులకు జీతాల చెల్లింపులో జాప్యం తగదని రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి అన్నారు. రోడ్డెక్కి నిరసన తెలిపితేనే జీతాలు చెల్లిస్తారా.. అని సి ఆర్ డి ఎ, ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో రవి మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులకు ఆగష్టు,సెప్టెంబర్ నెలలకు సంబంధించి జీతం ఇవ్వలేదని, అక్టోబర్ నెల మొదలైనా అధికారుల్లో చలనం లేదని అన్నారు. గ్రామాలలో దుర్గంధం వెదజల్లే చెత్తను సేకరించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే కార్మికులకు నెలల తరబడి జీతాలు ఇవ్వకపోతే ఏమి తిని విధులు నిర్వర్తిస్తారని నిలదీశారు. కొంతమంది శానిటేషన్ అధికారులు,సూపర్ వైజర్లు కార్మికులను వేధింపులకు గురిచేస్తున్నారని,మహిళా కార్మికులపై వేధింపుల నిరోధక కమిటీని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి నెలా సక్రమంగా జీతాలు చెల్లించాలని,కార్మికులపై వేధింపులు ఆపాలని లేనిపక్షంలో కార్మిక సంఘం ఆధ్వర్యంలో మరో ఆందోళనకు సిద్ధమవుతామని రవి హెచ్చరించారు.

చెంచు కాలనీలో విద్యుత్ లైన్ల ఏర్పాటు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

తాళ్లపల్లి గ్రామ శివారు అయిన వీరాంజనేయ పురం చెంచు కాలనీలో ప్రధానమంత్రి జన్‌మన్ యోజన పథకం ద్వారా ఇళ్లకు స్తంభాలు ఏర్పాటు చేశారు. దీనికి సహకరించిన తాళ్లపల్లి సర్పంచ్ పసుపులేటి బ్రహ్మానాయుడుకు, సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ ఎస్సీ మూర్తి, ఇఇ అభినందన పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి సీనియర్ నాయకులు గుండాల శ్రీనివాస్ యాదవ్, పగడాల శ్రీనివాసరావు, కోరబోయిన రామారావు, గాలి కోటేశ్వరరావు ఉన్నారు.

ప్రైవేటు టీచర్లకు దసరా సెలవులు ఇవ్వాలి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రభుత్వం దసరా సెలవులు ప్రభుత్వం ప్రకటించిప్పటికీ ప్రైవేటు యాజమాన్యాలు టీచర్లకు సెలవులు శిక్షణ పేరిట సెలవులు ఇవ్వటం లేదని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు సెలవులు ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు బుధవారం డిమాండు చేశారు. ట్రైనింగ్ పేరిట ఉపాధ్యాయులను సెలవు రోజుల్లో కూడా విద్యా సంస్థలకు రావాలని హుకుం జారీ చేస్తున్నాయని, హాజరు కాని ఉపాధ్యాయులను ఉద్యోగాల నుండి తొలగిస్తున్నారని మండి పడ్డారు. ఇకనైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

రేషన్ షాపుల విభజన

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలో రెండు రేషన్ షాపుల విభజన కోసం ఆర్‌డిఓ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపినట్లు తహసిల్దార్ ఎ.నళిని బుధవారం తెలిపారు. ఇనుమెళ్ల గ్రామంలో షాప్ నెంబర్ 10లో 810 రేషన్ కార్డులు, అగ్నిగుండాల రేషన్ షాపు నెంబర్ 1లో 864 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎనిమిది వందల కార్డులు దాటితే రేషన్ షాపుల విభజన ఉంటుందని, అందులో భాగంగానే జిల్లా రెవెన్యూ అధికారుల ఆదేశాల మేరకు రెండు షాపుల విభజన కోసం ప్రతిపాదనలు పంపినట్లు ఆమె తెలిపారు.

విద్యార్థులను పురిగొల్పిన సిబ్బందిపై వేటు

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ బాలుర గురుకులంలోని విద్యార్థులను నిరసన చేసేలా పురిగొల్పిన ఐదుగురు పార్ట్‌టైమ్ సిబ్బంది సేవలను ఇకపై అవసరం లేదని ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్ బుధవారం పేర్కొన్నారు. గురుకులంలో సరైన సౌకర్యాలు లేవని విద్యార్థులను రెచ్చగొట్టి తప్పుడు సమాచారం అందేలా పురిగొల్పిన నవీన్‌కుమార్, ఎన్.అశోక్, కె.రమేష్, డి.స్వర్ణరాజు, వాలి అహ్మద్‌లను తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా 'నవయువతరం' వార్షికోత్సవం

ప్రజాశక్తి - ముప్పాళ్ల

మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలో నవ యువతరం ఫౌండేషన్ నాల్గవ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చాగంటివారిపాలెం గ్రామ పెద్దలు మధిర రామ్మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గాయత్రీ లక్ష్మణ్, వీఆర్వో మహబూబ్ వలి,న్యాయవాది సాయిదుర్గ, ఫౌండేషన్ సభ్యులు చిగుళ్ల సుమలత మేఘమాల, తిరుపతిరావు, బోడ్లపాటి మోలాలి, బత్తుల రామలింగయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం ఉధృతం చేస్తామని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్ కుమార్, జి.విజయసారధి లు హెచ్చరించారు. బుధవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట సత్యాగ్రహ దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు గడిచినా నేటికీ ప్రభుత్వ పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు వర్తించే సౌకర్యాలు మున్సిపల్ ఉపాధ్యాయులకు మాత్రం వర్తించడం లేదన్నారు. సబ్జెక్టు టీచర్ల కొరత, దశాబ్దాలుగా పదోన్నతులు లేకపోవడం, జిపిఎఫ్ ఖాతాలు తెరవకపోవడం, బదిలీలు లేకపోవడం, పర్యవేక్షణకు అర్బన్ ఎంఈఓ పోస్టులు లేకపోవడం, కాళీ పోస్టులు భర్తీ చేయకపోవడం వంటి అనేక సమస్యలతో మున్సిపల్ విద్యా వ్యవస్థ కునారిల్లుతుందన్నారు. జిల్లా కార్యదర్శి విజయ సారధి మాట్లాడుతూ గాంధీ జయంతి రోజున గాంధీ విగ్రహానికి పూలమాలవేసి గాంధీ మార్గంలో సత్యాగ్రహ దీక్ష చేపట్టామన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా సమస్యలు అలాగే ఉంటున్నాయన్నారు. అధికారులు స్పందించి ఆందోళన తీవ్రతరం కాకముందే సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ దీక్షా శిబిరాన్ని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సందర్శించి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ తదితరులు ఉపాధ్యాయులు చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం తెలిపారు. సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న వారికి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జిల్లా గౌరవ అధ్యక్షులు కె.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా సహాయకులు మోహనరావు, జిల్లా కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు, తదితరులు పూలమాలలు వేసి ప్రారంభింపజేయగా సాయంత్రం రాష్ట్ర కౌన్సిలర్ ఎం.సుందరరావు నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింపజేశారు. ఈ దీక్షలో నరసరావుపేట మున్సిపల్ శాఖ అధ్యక్షులు కోటేశ్వరరావు, కె.వెంకటేశ్వర్రావు, ఉషాసౌరి రాణి, డి.సాంబయ్య, రమణరావు, సునీత, పూర్ణచంద్రరావు, శ్రీనివాసరావు, రాము, నాగరత్నం, భారతి, హరిత, కోమలి, పద్మావతి, ఖాదర్‌వలీ, కెవిఎల్ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

దీక్షలో ఉపాధ్యాయులు

సత్తెనపల్లి లయన్స్ క్లబ్ టవల్స్, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

గాంధీ జయంతి సందర్భంగా సత్తెనపల్లి లయన్స్ క్లబ్‌సభ్యులు ఖైదీలకు టవల్స్, పండ్లు బుధవారం పంపిణీ చేశారు. సబ్‌జైలు వద్ద వున్న బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సేవాకార్యక్రమంలో భాగంగా సబ్‌జైలులోని ఖైదీలకు టవల్స్ పండ్లు పంపిణీ చేసి సబ్‌జైలు సూపరింటెండెంట్ వెంకటరత్నంను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్ అధ్యక్షుడు పొన్నెకంటి కిషోర్ కుమార్, కార్యదర్శి బండ్లమూడి వీరాంజనేయులు కోశాధికారి బత్తుల రోశయ్యలతో బాటు లయన్స్ సభ్యులు మంచికంటి వేంకటేశ్వరరావు, కంబాల వేంకటేశ్వరరావు, కంకణాల విష్ణువర్ధనరావు, పెద్దింటి చంద్రయ్య, పెద్దింటి వేంకటేశ్వర్లు, కొప్పురావూరి గురుప్రసాద్, కొప్పురావూరి రాజశేఖర్ పాల్గొన్నారు.

తాడేపల్లి టిడిపి కార్యాలయంలో..

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపపల్లిలో బుధవారం గాంధీ జయంతి వేడుకలు వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైసిపి తాడేపల్లి పట్టణ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు బుర్రుముక్క వేణుగోపాలసోమిరెడ్డి, జిల్లా జెసిఎస్ కన్వీనర్ ఇ.డేవిడ్‌రాజు, వివిధ విభాగాల నాయకులు ఎం.వెంకటేశ్వరావు, ఎం.ప్రకాష్, డి.దాసు, ఎ.సంపూర్ణ పార్వతి, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే టిడిపి ఆధ్వర్యంలో తాడేపల్లి టిడిపి కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీ జయంతికి ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

గాంధీజయంతిని పురస్కరించుకొని నరసరావుపేట పట్టణం గుంటూరు రోడ్డులోని 'కొండవీడు' ముక్కుచెవి గొంతు హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విచ్చేసి పాల్గొన్నారని ఆస్పత్రి అధినేత డాక్టర్ కంజుల జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

అండర్ - 14 ఖోఖో జట్లు ఎంపిక

ప్రజాశక్తి - కారంపూడి

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్ 14-ఖోఖో జట్ల ఎంపికలు కారంపూడిలోని బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు.

బాలుర జట్టులో: కారంపూడి జడ్పీహెచ్ఎస్ ఏం.కేశవ, ఒప్పిచర్ల జెడ్‌పిహెచ్ ఏం.రవికిరణ్, కారంపూడి జెడ్‌పిహెచ్ఎస్ డి.అఖిల్, వినుకొండ బి.అంజిజేయులునాయక్, ఎ.కమలేష్ నరసరావుపేట సింధుస్కూల్, షేక్.నాభి రసూల్ నకేరెకల్లు, డి.కిరణ్ కుమార్ ఏపి. మోడల్ స్కూల్ క్రోసూరు, వి.మనోహర్ జెడ్. పి హెచ్ ఒప్పిచర్ల, బి.జూన్ జీవన్ జెడ్.పి హెచ్ ఎస్ . కారంపూడి, బి.రాజు జెడ్. పి. హెచ్. వింజనంపాడు, సిహెచ్. లక్ష్మణ్ ఏ. పి. ఆర్. ఎస్. తాడికొండ, ఎం. శ్రీకాంత్ జెడ్. పి హెచ్. ఈపూరులు తుది జట్టులో ఉన్నారు. అలాగే స్టాండ్ బైలుగా బి.రామ్ బ్రహ్మం (జడ్పీహెచ్ఎస్ ఏ ముప్పాళ్ళ), ఎన్.మణికుమార్ (జడ్.పి.హెచ్.ఎస్ నిడమర్రు), ఎస్.వరప్రసాద్ (జడ్పీహెచ్ఎస్ కారంపూడి), వి.సాయినాయక్ (జడ్పీహెచ్ఎస్ కారంపూడి)లు ఎంపికయ్యారు.

బాలికల జట్టులో: టి.ఉమా హర్షిత (జడ్పీహెచ్ఎస్ చెరుకుపల్లి), బి.లక్ష్మీ ప్రసన్న (జడ్పీహెచ్ఎస్ ఒప్పిచర్ల), ఎం.సంజన మాధురి నిర్మల (హైస్కూల్ మంగళగిరి), కె.వైష్ణవి (జడ్పీహెచ్ఎస్ ఎస్‌బిపురం), జె.నాగవేణి (గుడ్‌సపోర్ట్ వినుకొండ), వి.దేవి (ఏపీటీడబ్ల్యూఆర్ఎస్ కారంపూడి), వై.హర్షిత (జడ్.పి.హెచ్.ఎస్ కారంపూడి), కె.పద్మ (కేజీబీవీ రెంటచింతల), బి.శ్రీలక్ష్మి (జడ్పీహెచ్ఎస్ రొంపిచర్ల), బి.ఐశ్వర్య (ఏఎంజీ చిలకలూరిపేట), బి.చౌడేశ్వరి (జడ్.పి.హెచ్.ఎస్ రెంటాల), పి.దీక్షిత (సింధు స్కూల్ నరసరావుపేట)లు తుది జట్టుకు ఎంపికయ్యారు. స్టాండ్ బైలుగా షేక్ మహి మునిస (జడ్పీహెచ్ఎస్ ఒప్పిచర్ల), ఎం.దీపిక (జడ్‌పి. హెచ్.ఎస్ పేరలి), టి.శ్రీహర్షిత (డాన్ బాస్కో మంగళగిరి)లు ఎంపికలో ఉన్నారు. ఎంపికైన బాల బాలికలు ఉమ్మడి గుంటూరు జిల్లా తరఫు రాష్ట్రస్థాయిలో అండర్ 14 బాలబాలికల టోర్నమెంట్ కం సెలెక్షన్స్‌లో పాల్గొననున్నారు.

ఫార్మసీ విద్యతో ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఫార్మసీ విద్యతో ఉజ్జల భవిష్యత్తు ఉంటుందని పేద, మధ్యతరగతి బాలికలకు ఫార్మసీ విద్య ఒక వరమని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చంద్రబాబు అన్నారు. నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డ గ్రామ పరిధిలోగల చెన్నుపాటి ఇండో అమెరికన్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో కళాశాల 17వ వార్షికోత్సవాలు, స్నాతకోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీలను ఎమ్మెల్యే అరవిందబాబు ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేతోపాటు దివ్య రుమటాలజీ సెంటర్ అధినేత్రి డాక్టర్ మన్నె దివ్య, కళాశాల సెక్రటరీ - కరస్పాండెంట్ చెన్నుపాటి సత్యనారాయణ మాట్లాడారు. ఫార్మసీ కోర్స్ పూర్తిచేసిన వెంటనే విస్తృత రీతిలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఈ కోర్సుతో ఏ ప్రాంతంలోనైనా ఉపాధికి భరోసాగా ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ చెన్నుపాటి పవన్, ప్రముఖ న్యాయవాది చెన్నుపాటి నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ఎస్.కేశవ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

నేటి నుండి శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి - తాడేపల్లి

ఉండవల్లి సెంటర్ అయోధ్య నగర్ ప్రాంగణంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మూడో తేదీ గురువారం నుంచి నిర్వహిస్తున్నట్లు నిర్వాహలు లింగంశెట్టి కిషోర్‌కుమార్, జంగాల వెంకటేష్ తెలిపారు. బుధవారం ఉత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో దుర్గాదేవిని అలంకరించనున్నట్లు చెప్పారు. తొమ్మిదో తేదీన పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆలయంలో భక్తులకు అసౌకర్యం

ప్రజాశక్తి - అమరావతి

శ్రీఅమరేశ్వరస్వామి వారి దేవస్థానంలో భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. కృష్ణనదీ స్థానంలో స్నానానికి దిగే భక్తులకు కనీస ఏర్పాట్లు లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఆలయాధికారులు స్పందించాలని కోరుతున్నారు.

తాడేపల్లి టిడిపి కార్యాలయంలో..

చేబ్రోలులో పారిశుధ్యకార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

తాడేపల్లి రూరల్ గుండిమెడ గ్రామంలో..

వాడవాడలా ఘనంగా మహాత్మాగాంధీ జయంతి

మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని మండలాల్లో నాయకులు, అధికారులు, పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీని ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలో కుంచనపల్లిలోని టిడిపి మండల కార్యాలయంలో తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీ చిత్రపటానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీని అమరా సుబ్బారావు కొనియాడారు. కార్యక్రమంలో తాడేపల్లి టిడిపి మండల కార్యదర్శి కొల్లి శేషు, టిడిపి గ్రామ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, జనసేన గ్రామ అధ్యక్షులు మేకలరాజా, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి బిరుదు గడ్డ రమేష్, మహిళా నాయకురాలు దాశెట్టి అరుణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రం దుగ్గిరాలలో అనేక చోట్ల ఆయన విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు ఇన్‌ఛార్జి ఎంపిపి షేక్ షబానా, సర్పంచ్ బాణావతి. ఖుషి బాయి, మాజీ ఎంపిపి వి.కృష్ణ ప్రసాద్, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి గూడూరు వెంకటరావు, మండలాధ్యక్షులు కేశంనేని శ్రీఅనిత, గద్దె వాసు ఇన్‌ఛార్జి ఎంపిడిఓ పి.శ్రీనివాసరావు, సెక్రటరీ ఎం.శరత్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలిరూరల్

గాంధీ జయంతి సందర్భంగా తెనాలి ఐతానగర్ లింగారావు సెంటర్లో గాంధి విగ్రహం వద్ద ఎన్ఎస్ఎస్ఎం పాఠశాల ఎన్‌సిసి విద్యార్థులు, ఎన్‌సిసి సీనియర్ క్యాడేట్స్ మాన్యం భద్ర, షేక్ ఫరీద్‌లు పూలమాలలు వేసి నివాళిలర్పించారు. సత్యసాయి చేయూత ఆధ్వర్యంలో ఎన్‌సిసి కేర్ టేకర్ విజయ సింహ, సంస్థ ట్రెజరర్ చుండూరి రఘురామ్‌లు విద్యార్థులకు పర్యావరణహిత పేపర్, పెన్నులను అందజేశారు. గాంధి ఆశయాలతో ఉత్తమ పౌరులుగా పేరుప్రఖ్యాతలు గడించాలని పాఠశాల ఎన్సిసి అధికారి బెల్లంకొండ వెంకట్ అన్నారు. కార్యక్రమంలో గుప్తా, మాస్టర్ నిఖిల్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

స్వభావ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత పేరుతో మండలంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు బుధవారంతో ముగిసాయి. దీనికి చేబ్రోలు గ్రామ సర్పంచి పచ్చిగండ్ల వినితారాణి అధ్యక్షతన వహించారు. ముందుగా మహాత్మ గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం చెత్త నుండి సంపద సృష్టి, ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని ఎంపిడిఓ కె.లలిత ప్రారంభించారు. సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ స్వచ్ఛతాహీ సేవలో భాగంగా పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్ల కృషి అభినందనీయమన్నారు. వారికి, వారి ఆరోగ్య రక్షణకు దుస్తులు, పిపిఇ కిట్లు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వ పథకాలలో వారిని అనుసంధానం చేశామని పేర్కొన్నారు. ఇఓపిఆర్‌డి శ్రీనివాసరావు, టిడిపి మండలాధ్యక్షులు మైలా రామరాజు మాట్లాడారు. అనంతరం ఉన్నతంగా స్వచ్ఛత సేవలను అందించిన పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లను సన్మానించారు. కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య కార్మికులు గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని గుండిమెడ గ్రామంలో మహాత్మాగాంధీ జయంతిని నిర్వహించారు. గాంధీ విగ్రహానికి టిడిపి తాడేపల్లి మండల ఉపాధ్యక్షులు గుండిమెడ రమేష్ బాబు, టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి గుండె మెడ గ్రామ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి నామతోటి రాంబాబు, పాటిబండ్ల కోటయ్య, తు రక నాగరాజు, చెత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం మంగళగిరి పట్టణ సిఐ వినోద్ కుమార్ పరిసరాలను శుభ్రం చేశారు. పోలీస్ స్టేషన్, కోర్టు, పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలను తొలగించి, కాల్వల్లోని వ్యర్థాలను తొలగింపు చర్యలు చేపట్టారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని

ఆయన విజ్ఞప్తి చేశారు. కమిషనర్ అలిమ్ భాషా స్వచ్ఛత హి సేవా కార్యక్రమ ప్రాముఖ్యతను వివరించారు.

కెఎల్‌యు వ్యూహ కమ్యూనిటీ ఆధ్వర్యంలో: బుధవారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతాహి సేవా-2024 కార్యక్రమంలో భాగంగా కెఎల్‌యు స్టూడెంట్స్ యాక్టివిటీ సెంటర్, వ్యూహ కమ్యూనిటీ ఆధ్వర్యంలో మంగళగిరిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా డైరెక్టర్ కందుల నాగార్జున పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ బస్టాండ్ సెంటర్ నుంచి శ్రీపానకాల లక్ష్మీనరసింహస్వామివార్ల దేవస్థానం వరకు కొనసాగింది. కార్యక్రమంలో వ్యూహ కమ్యూనిటీ స్టూడెంట్ లీడర్లు జెవి.కల్యాణ్, ఎం.తనయ్, ఆర్.నవీన్ పాల్గొన్నారు. అలాగే బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు ఆధ్వర్యంలో గాంధీజయంతి నిర్వహించారు.

ప్రజాశక్తి - తెనాలి

గాంధీ జయంతి సందర్భంగా పురపాలక సంఘం కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ బి శేషన్న నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలలో భాగంగా పురపాలక సంఘ కార్యాలయం నుంచి అన్న భక్తుని పుర వేదిక వరకు వీధులు శుభ్రం చేశారు. స్వాతంత్రోద్యమంలో గాంధీ పాత్రను స్మరించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అత్తోట నాగవేణి, పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలిరూరల్

పట్టణంలోని గాంధీ చౌక్ కూడలిలో గాంధీ విగ్రహానికి తెనాలి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. పార్టీ వైఎస్సార్సిపి కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు.

పట్టణ టిడిపి కార్యాలయంలో గాంధి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదేశాలతో పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. గాంధీజి సూక్తులను స్మరించుకున్నారు. టిడిపి పట్టణాధ్యక్షులు తాడిబోయిన హరి ప్రసాద్, పార్టీ కౌన్సిలర్లు బోయపాటి అరుణ, అన్నం పిన్నారావు, దివి అనిత, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి ఈదర వెంకట పూర్ణచంద్ పాల్గున్నారు.

ముస్లిం పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఈద్గా కమ్యూనిటీ హాల్‌లో అంజుమన్-యి-హిమాయతుల్ ఇస్లాం తరపున ముస్లిం పేద విద్యార్థినీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ బుధవారం పంపిణీ చేశారు. ఎంహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఫారుఖ్‌షుబ్లీ, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.అలీంబాషాలు సుమారు 650 మంది పేద ముస్లిం విద్యార్థినీ విద్యార్థులకు అంజుమన్-యి-హిమాయతుల్ ఇస్లాం తరపున రూ.6 లక్షలు మేర స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. ఇస్లామిక్ ఫ్రంట్ కన్వీనర్ షేక్ అక్రమ్ మాట్లాడుతూ తమ పాలకవర్గం ఆధ్వర్యంలో అంజుమన్ ట్రస్టు తరఫున చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అంజుమన్ ట్రస్టు తరఫున అందజేస్తున్న స్కాలర్‌షిప్‌ల పంపిణీని వచ్చేయేడాదితో ఆపివేస్తామని చెబుతూ, 2026కల్లా అంజుమన్ సంస్థ ద్వారా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో ఉర్దూ కమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ముస్లిం యువతరం కన్వీనర్ ఎండి ఇక్బాల్‌అహ్మద్, హైకోర్టు అడ్వకేట్ సలీం, ఇస్లామిక్ ఫ్రంట్ అధ్యక్షుడు షేక్ రియాజ్, ఖిద్మత్ బ్యాంకు జిల్లా డైరెక్టర్ సిలార్‌బాబు, టిడిపి పట్టణ అధ్యక్షుడు దామర్ల రాజు, మంగళగిరి పట్టణ ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సిఐటియు చేయుత

ప్రజాశక్తి - కొల్లిపర

ఆపదలో ఉన్న కార్మికులను ఆదుకోవడంలో సిఐటియు ముందుంటుందని ఆ సంఘం జిల్లా నాయకులు ఏవిఎస్.కుమారి అన్నారు. కృష్ణావరదల కారణంగా నష్టపోయిన బొమ్మ వాణిపాలెంగ్రామంలోని ఆశ, అంగన్‌వాడి మధ్యాహ్న భోజనం కార్మికులకు సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు బుధవారం అందజేశారు. ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మొలక శివసాంబిరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్, అంగన్‌వాడి యూనియన్ మండల అధ్యక్షురాలు నిర్మల, జ్యోతి, శారదదేవి పాల్గొన్నారు.

షైన్ ఆనంద శరణాలయంలో అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

చినకాకాని షైన్ ఆనంద శరణాలయంలో మంగళగిరి పట్టణ యాదవ సంఘం నాయకులు తాడిబోయిన గంగాధరరావు 11వ వర్ధంతి సందర్భంగా తాడిబోయిన బ్రదర్స్ ఆధ్వర్యంలో బాలబాలికలకు అన్నదాన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో యాదవ్ సంఘం నాయకులు తాడిబోయిన సుబ్బారావు, దొడ్డక కృష్ణ, తాడిబోయిన సురేష్ యాదవ్, నల్లగోర్ల బాజీ యాదవ్, తోట తరుణ్, ఉగ్గం వెంకటేశ్వర్లు, యాదవ్ యూత్ ప్రతినిధులు ఎస్.పథ్వి, దొడ్డక ప్రతిక్, ముగుడ ప్రశాంత్ రాజ్, తాడిబోయిన బ్రదర్స్ పాల్గొన్నారు.

ఎంఆర్‌పి ధర మించిన అమ్మకాలపై చర్యలు

ప్రజాశక్తి - పెదనందిపాడ

పెదనందిపాడు మండలంలో ఎరువుల షాపులను ఎంఏఓ బి.సుధారాణి బుధవారం తనిఖీ చేశారు. ఎంఆర్‌పి ధరల కన్నా ఎక్కువకు అమ్మితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిఏపి ప్రవేట్ డీలర్ల వద్ద, డీసీఎంఎస్ పాయింట్ల వద్ద స్టాక్ ఉందని అవసరమైన రైతులు తీసుకోవాలని సూచించారు. రైతు సేవా కేంద్రాలలో ఎరువులు తగినన్ని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రెవెన్యూ కార్యాలయంలో గాంధీజయంతి

ప్రజాశక్తి - తెనాలి

రెవెన్యూ కార్యాలయంలో తాహశీల్దారు కెవి.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. సిబ్బంది నివాళులర్పించారు. కార్యక్రమంలో డిటి మూర్తి కార్యాలయం సిబ్బంది, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

టౌన్‌ప్లానింగ్ ఉద్యోగులకు జిఎంసి షోకాజ్ నోటీసులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ కు రైల్వే శాఖ రద్దు చేసిన ఎన్ఓసి అమలుపై నిర్లక్ష్య వైఖరి కనబరిచిన పట్టణ ప్రణాళిక (టౌన్‌ప్లానింగ్) అధికారులకు, సంబంధిత సూపరిండెంట్, గుమస్తాలకు నగరపాలిక సంస్థ కమినర్ పులి శ్రీనివాసులు బుధవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సిటి ప్లానర్ నేతత్వంలో పట్టణ ప్రణాళిక అధికారులు విచారణ చేశారని, వారు సమర్పించిన నివేదిక మేరకు తాము కూడా క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా కమిషనర్ పరిశీలించారు. ప్రణాళిక అధికారుల నివేదిక ప్రకారం రైల్వే శాఖ 2023 మే 25న తాము జారీ చేసిన ఎన్ఓసి ని రద్దు చేస్తున్నట్లు నగరపాలక సంస్థకు లేఖ పంపిందని పేర్కొన్నారు. రైల్వే శాఖ పంపిన లేఖ అప్పటి సిటి ప్లానర్ ద్వారా సంబందిత విభాగ సూపరిండెంట్, గుమస్తా ద్వారా టిపిఎస్ కి పంపబడి, అక్కడే ఎటువంటి చర్యలు లేకుండా పెండింగ్ లో ఉంచారన్నారు. ఈ లేఖపై స్పందించని అధికారుల అలసత్వంపై చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధి కారులకు, కమిషనర్ కు సిఫార్స్ చేయని కారణంగా నాటి విభాగ సూపరిండెంట్, గుమస్తాలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. అలాగే గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ కు 2015 నుండి ఇచ్చిన అనుమతులు, నిర్మాణ పర్యవేక్షణ లోపంపై నాటి పట్టణ ప్రణాళిక అధికారులకు కూడా షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు.

విద్యావ్యవస్థలో గురుకులాల పాత్ర గణనీయం : ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ విద్యారంగంలో గురుకుల పాఠశాలలు కళాశాలలు దశాబ్దాలుగా ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్నాయని, అందుకు అక్కడ పనిచేసే ఉపాధ్యాయ, అధ్యాపకులు, సిబ్బంది అంకితభావంతో కృషి చేయటం అభినందనీయమని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. విఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో '2024 రాష్ట్రస్థాయి ఉత్తమ గురుకుల ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం' సభ స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, అధ్యాపకులకు వ్యక్తిగత క్రమశిక్షణ, విద్యార్థులపట్ల వాత్సల్యం, బోధన సామర్థ్యాలు, వృత్తిపట్ల అంకితభావం ముఖ్య లక్షణాలుగా ఉండాలన్నారు. గురుకులాల్లో అత్యుత్తమ ఉపాధ్యాయ శిక్షణ ద్వారా 150 మంది పైగా విద్యార్థులు ఐఎఎస్‌లుగా, వందలాదిమంది వివిధ రంగాలలో ఉన్నత స్థానాలలో ఉన్నారని తెలిపారు. విఎస్ఆర్ ఫౌండేషన్ గత ఆరు సంవత్సరాలుగా ఉత్తమ గురుకుల ఉపాధ్యాయ, అధ్యాపకులను గుర్తించి గౌరవించడం అభినందనీయమని తెలియజేశారు. ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ టీచర్స్ అసోసియేషన్ విశ్రాంత అధ్యక్షులు కె.రవిచంద్ర మాట్లాడుతూ పరీక్ష ఫలితాలలో గురుకుల విద్యాసంస్థలలు రాష్ట్రస్థాయి ఫలితాలు సాధించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ గురుపూజోత్సవాలలో రెసిడెన్షియల్ విద్యాసంస్థల ఉపాధ్యాయులకు గుర్తింపు లేకపోవడం విచారకరమని ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి పెట్టాలని కోరారు. ఫౌండేషన్ చైర్మన్ ప్రొఫెసర్ రోజా, ఫౌండేషన్ కోచైర్మన్ డాక్టర్ పివి మల్లేశ్వర్ ఫౌండేషన్ చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలను వివరించారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల నుండి ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రశాంసా పత్రాలు అందచేసి, ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విద్యాశాఖ డిప్యూటీ సెక్రటరీ ఆర్.వెంకటేశ్వర్లు, ఏపీఆర్ఈఐ ఎస్ఈ వెంకటరమణ, సొసైటీ జాయింట్ సెక్రెటరీ ఊబేదుల్లా తదితరులు పాల్గొన్నారు.

సన్మానం అందుకున్న ఉపాధ్యాయులతో కెఎస్ లక్ష్మణరావు, తదితరులు

గుంటూరులో

గుంటూరు, పల్నాడు కలెక్టర్‌ల నివాళి

జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లోని లుంభినివనంలోని గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, అసిస్టెంట్ కలెక్టర్ పోవార్ స్వప్నిల్ జగన్నాధ్, డిఆర్ఒ పెద్ది.రోజా, ఆర్‌డిఒ శ్రీనివాసరావు తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.స్వాతంత్ర సమరయోధుడు, జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని పల్నాడు జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని గాంధీ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ , డీఆర్వో లతో కలిసి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ దాస్యశంఖలాలను తెంచి దేశస్వాతంత్ర్య సముపార్జనకు కృషి చేసిన మహనీయుడు మహాత్మాగాంధి అన్నారు. గాంధీ సందేశాన్ని ఆచరిస్తూ జిల్లాలో స్వచ్ఛత హిసేవ కార్యక్రమాలు సెప్టెంబర్ 17వ తేది నుండి అక్టోబర్ 2 వరకూ నిర్వహించినట్లు చెప్పారు.

నరసరావుపేటలో

మహాత్మాగాంధీకి ఘన నివాళి

గుంటూరు నగరంలోని పలు కళాశాలలు, పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. (ప్రజాశక్తి-గుంటూరు)

విజ్ఞాన్స్ యూనివర్సిటీలో.. : మహాత్మాగాంధీ చూపిన మార్గంలో విద్యార్థులందరూ పయనించాలని విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పిలుపునిచ్చారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ, విజ్ఞాన్ జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో గాంధీ 155వ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో లావు రత్తయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.ఎస్.రఘునాథన్ ప్రసంగించారు.

సుమేధా హైస్కూల్లో.. : స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలో మహాత్మా గాంధీ, లాల్‌బహాదర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జైన్ హైస్కూల్‌లో.. : సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్న, ప్రిన్సిపల్ కనకదుర్గ, ఉపాధ్యాయ సిబ్బంది గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. డైరెక్టర్ మున్న గాంధీ జీవితం, స్వాతంత్ర్యం కోసం పోరాడిన తీరును వివరించారు.కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయ, సిబ్బంది అనూష, శ్రీదేవి, అఖిల, గాయత్రి, షబీనా పాల్గొన్నారు.

జిఎంసి ఆధ్వర్యంలో..: గాంధీ జయంతిని పురస్కరించుకొని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, కమిషనర్ పులి శ్రీనివాసులు స్థానిక హిమనీ సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.కార్యక్రమంలో అదనపు కమీషనర్ చల్లా ఓబులేసు, కార్పొరేటర్ మహమ్మద్ అబిద్ బాషా, డిప్యూటీ కమీషనర్లు డి. శ్రీనివాసరావు, మేనేజర్ యస్.యన్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టిజెపిఎస్ లో.. : స్థానిక పట్టాభిపురంలోని టిజెపిఎస్ కాలేజిలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ, లాల్‌బహదుర్ శాస్త్రి జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ కె.వి. బ్రహ్మం అధ్యక్షత వహించారు. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ వి. దివ్య తేజోమూర్తి హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ ప్రిన్సిపాల్ డాక్టర్ యస్.అనితాదేవి వైస్‌ప్రిన్సిపాల్ భానుమురళి, ఎన్ఎస్ఎస్ జిల్లా అధికారి డాక్టర్ జె.వి. సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో.. : స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ ఎన్‌సిసి క్యాడెట్లు గాంధీ జయంతి సందర్భంగా ఇన్నర్ రింగురోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎన్‌సిసి అసోసియేట్ ఆఫీసర్ ఎంవిఎస్‌కె.సుస్మిత, ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

బాపూజీ కమిటీ ఆధ్వర్యంలో.. : సంగడిగుంటలోని బాపూజీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గుంటూరు చలమయ్య డిగ్రీ కాలేజిలో గాంధీజీ 155వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సెక్రెటరీ కర్పూరపు రామకృష్ణప్రభు, ఉపాధ్యక్షులు కర్పూరపు సూర్యనారాయణ, ఆయా సంస్థల అధిపతులు పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు, ఆర్.సాంబశివరావు, వైవిఎస్ ప్రసాద్, గోపాలకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సిబిసి ఆధ్వర్యంలో.. : కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ గుంటూరు క్షేత్ర కార్యాలయం ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు గాంధీ జయంతితో ముగిశాయి. విజ్ఞాన్ నిరులా కాలేజికి చెందిన ఎన్‌సిసి క్యాడెట్లు, సిబిసి సిబ్బంది గుంటూరులోని కొరిటపాడులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం విగ్రహ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రినిపాల్ పాతూరి రాధిక, ఎన్‌సిసి లెఫ్టినెంట్ చెన్నుపాటి జ్యోతిప్రియ, సిబిసి అధికారి రమేష్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు